ప్రజాశక్తి
బుధవారం 19 మార్చి 2025 5
శ్రీ సత్యసాయి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, .జాయింట్ కలెక్టర్

# అందరికీ అందుబాటులో ఇసుక

- జిల్లా సరిహద్దున మరింత నిఘా
- అక్రమంగా తరలిస్తే చర్యలు
- కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ వి.రత్న

**ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉచిత ఇసుక అమలపై డిఎల్ఎస్‌సి సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఇసుకను సరఫరా చేసేలా మైనింగ్ శాఖ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఇసుక డంపింగ్ యార్డులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సందర్శించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్డీవోల పర్యవేక్షణలో ఇసుకపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌పై రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, జలవనరులు, పర్యావరణ, మైనింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆధార్ నమోదులో తప్పులు రానీయొద్దు**

ఆధార్ నమోదు, అప్డేషన్ ప్రక్రియలో తప్పులు, పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కోర్టు సమావేశ మందిరంలో ఆధార్ నమోదుపై జిల్లా కమిటీతో సమావేశం నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలకు వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, జీఎస్‌డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పనిచేయాలన్నారు. శిశువుల ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ విధానాన్ని అవలంభించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఇంకా 54,013 మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఆధార్ నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. వీరందరికీ ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డీఈవో కిష్టప్ప, ఐసిడిఎస్ పీడీ తోట శ్రీదేవి పాల్గొన్నారు.

# రైతులకు లీజు మొత్తం నెలకు రూ.30 వేలు ఇవ్వాలి

- భూములకు ప్రభుత్వం భద్రత కల్పించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- జెన్‌కో సోలార్ పార్క్ పరిశీలన

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**
**తాడిపత్రి రూరల్**

సోలార్ పార్కులకు లీజుకిచ్చే భూములకు ఏడాదికి రూ.30 వేలు కాకుండా నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దీంతో పాటు రైతుల భూములకు ప్రభుత్వమే భద్రత కల్పించాలని కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం నాడు ఆయన అనంతపురం జిల్లాకు విచ్చేశారు. తాడిపత్రిలో పట్టణ సమీపంలోని తలారిచెరువు గ్రామం వద్ద ఏర్పాటైన సోలార్ పార్కును పరిశీలించారు. ఎపి జెన్‌కో 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ నిర్వహణ చేపడుతున్న విక్రమ్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం జెన్‌కో ఇంజినీర్లతో మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న తీరు... తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2019లో ఈ ప్రాజెక్టు ఇక్కడ ప్రారంభమైనట్టు జెన్‌కో అధికారులు తెలిపారు. అప్పటి నుంచి సోలార్ విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని చెప్పారు. అనంతరం ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సమయంలో ప్యానళ్లపైనున్న దుమ్ము గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కకున్న అదానీ సిమెంటు పరిశ్రమ నుంచి వస్తున్న దుమ్ము ప్యానళ్లపై పేరుకుపోయి ఉత్పాదనకు ఇబ్బంది కలుగుతోందని అక్కడి ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు ఉత్పాదన సామర్థ్యంపైనా ప్రభావం పడిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, అలాగే సిమెంటు పరిశ్రమకు సంబంధించిన అదానీ సంస్థ ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్లామని చెప్పారు. దుమ్ము నివారణకు చర్యలు తీసుకుంటామని వారు చెబుతున్నారని వివరించారు. అనంతరం ఆయన అదానీ సిమెంటు పరిశ్రమ వద్దకు సిపిఎం బృందం వెళ్లి కాలుష్యం పరిస్థితిని పరిశీలించారు.

సోలార్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్యానల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్లాంట్ నిర్వహణ ప్రతినిధులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**లీజు అంశంలో కనిపించని సహేతుకత**

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న భూముల లీజు విషయంలో సహేతుకత పాటించడం లేదని వి.శ్రీనివాసరావు విమర్శించారు. తాడిపత్రి మండలం తలారి చెరువు వద్ద ఏర్పాటైన జెన్‌కో సోలార్ పార్కులో అత్యధికం ప్రభుత్వ భూమి ఉండడం వల్ల ఎలాంటి సమస్యా లేదన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఇస్తున్న వాటిలో ప్రయివేటు భూములు అధికంగా ఉంటున్నాయన్నారు. ఈ భూముల లీజు విషయంలో సహేతుకత లేదన్నారు. నెలలకు ఒక్క ఎకరం భూమిలో ఏర్పాటు చేసే సోలార్ ప్యానళ్ల ద్వారా నాలుగైదు లక్షల ఆదాయం కంపెనీలకు వస్తోందన్నారు. కంపెనీలు రైతులకు ఏడాదికి రూ.30 వేలు మాత్రమే ఇస్తామని చెబుతున్నారన్నారు. ఈ భూములకు ప్రభుత్వపరంగా ఎటువంటి భద్రతా లేదని చెప్పారు. లీజుకు తీసుకున్న భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణం చెల్లించకపోతే రైతు నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పారు. రైతు భూమికి ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

**అదానీ సిమెంట్ పరిశ్రమతో నష్టం**

అదానీ సిమెంట్ పరిశ్రమ వల్ల తలారి చెరువు వద్ద దుమ్ముతో జెఎన్‌కు నష్టం జరుగుతోందని శ్రీనివాసరావు చెప్పారు. తక్షణం కాలుష్య నివారణకు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, వి.రామిరెడ్డి, నాగేంద్రకుమార్, జిల్లా నాయకులు జగన్, రాజారామిరెడ్డి పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం శక్తి బృందాలు : ఎస్పీ

శక్తి టీం వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట వేశామని మహిళల భద్రత కోసం నూతనంగా 6 బృందాలను ఏర్పాటు చేశామనిఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆవరణలో జిల్లా ఎస్పీ ఆకుపచ్చ జెండా ఊపి ప్రారంభించారు. శక్తి - మీ రక్షణ-మా కర్తవ్యం అనే నినాదంతో రూపొందించిన ద్విచక్ర వాహనాలను ఆమె ప్రారంభించారు. పావురాలు ఎగురవేసిని అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళా చైతన్యం, స్వేచ్ఛ, భద్రత నినాదంతో శక్తిబృంద సభ్యులు పనిచేయాలని సూచించారు.24 గంటలు శక్తి టీమ్స్ విధి నిర్వహణలో ఉంటాయన్నారు. బాలికలు, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు సకాలంలో ఎలా స్పందించాలో, ఎంత సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలో శక్తి టీమ్స్ కు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలపై అవగాహన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా వేస్తారన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన 6 బృందాలు ధర్మవరం, పెనుగొండ, హిందూపురం, పుట్టపర్తి, కదిరి సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్ఒఎస్‌కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలానికి ఈ టీమ్స్ వెళ్తాయన్నారు.కాల్స్ వచ్చిన వెంటనే శక్తిబృందాలు అప్రమత్తమై సకాలం లో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహిళా పిఎస్ డీఎస్పీ ఆదినారాయణ, పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐలు మహేష్, వలి, మహిళ పిఎస్ సిఐ గోపీనాథ్ రెడ్డి, సిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు ,ప్రదీప్ సింగ్ , శక్తి టీం మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్**

**ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్**

ప్రభుత్వాలు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రాంతాల్లో లబ్ధిదారులు ఎన్నో వ్యయప్రయాశలకోర్చి నిర్మాణాలు చేసుకున్న ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ విమర్శించారు. పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జగనన్న కాలనీలో సిపిఎం బందం మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా వారు స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో ఇళ్లను మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరగలేదన్నారు. చాలా మంది పేదలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నారని చెప్పారు. అయితే జగనన్న కాలనీలో మౌలిక వసతులు లేకపోవడంతో అక్కడ నివసించేందుకు లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కాలనీల్లో రోడ్లు, మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రెయినేజీలు లేవన్నారు. జగనన్న కాలనీలు, టిడ్కో నిర్మాణాల కాంట్రాక్టర్లకు ఉపయోగ పడ్డాయే తప్పా పేదలకు మేలు జరగలేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఇళ్ల స్థలాలు పేరుతో పేదలను మోసం చేయడం తప్పా, ఆదుకున్నది ఏమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పేదలకు ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులకు డబ్బులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే లబ్ధిదారుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్.వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు జివిఎల్.నరసింహులు జంగాలపల్లి పెద్దన్న, జెడ్పీ శ్రీనివాసులు, దిల్షాద్, లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు, వెంకటేష్ పాల్గొన్నారు.

జగన్న కాలనీలో ఇంటిని పరిశీలించి లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న రాంభూపాల్

# సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు, తదితరులు

**ప్రజాశక్తి - గుడిబండ**

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. 2023 ఏప్రిల్ 7 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు ఉపాధి హామీ పథకం కింద ఖర్చుపెట్టిన నిధులు, పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసింది. ఈ తనిఖీ తుది నివేదికను సమర్పించేందుకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ప్రజావేదికను నిర్వహించారు. ఈప్రజా వేదిక కార్యక్రమానికి అసిస్టెంట్ పీడీ శివశంకర్, ఏపీడీ లక్ష్మీనారాయణ,ఎంపీడీవో గంగాధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం పంచాయతీల వారీగా జరిగిన పనులు, ఖర్చులు, అవినీతి గురించి చదివి వినిపించారు. రాళ్లపల్లి పంచాయతీలో రూ. 2,000, కరికెరలో రూ.8,000, ముత్తుకూరులో రూ.4,000, కెఎన్ పల్లిలో రూ.4,000, ఎస్ రాయపురంలో రూ.6,000, శంకరగల్లులో రూ.6,053 చిగతూర్పిలో రూ.17,809, కొంకల్లులో రూ.6,265, మందలపల్లిలో రూ.9,260, మోరుబాగల్‌లో రూ.6,690 తాలికెరలో రూ.5,098, సిసిగిరిలో రూ.3,000 దేవరహట్టిలో రూ.8,184, జమ్ములబండలో రూ.11,105, గుణేమోరుబాగల్‌లో రూ.3,000, గుడిబండలో రూ. 35,000, .అదేవిధంగా పంచాయతీరాజ్ కింద కేఎన్ పల్లి పంచాయతీలో రూ.32,842, జమ్ములబండలో రూ.49,821లు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలో తనిఖీ బృందం వెల్లడించింది. వీటిని రికవరీ చేయాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృంద సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : కెవిపిఎస్

**ప్రజాశక్తి-హిందూపురం**

అరెస్టులతో ఉద్యమాలను అణచలేరని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ హెచ్చరించారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు అనుమతులు తీసుకుని రాష్ట్ర రాజధానిలో కెపిపిఎస్ ఆధ్వర్యంలో డప్పు కళాకారులు ధర్నా చేస్తే పోలీసులు ధర్నాను భగ్నం చేసి, నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు పోలీసులను అడ్డు పెట్టుకుని అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచలేరన్నారు. డప్పు కళాకారులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా అనంతరం మధ్యాహ్న భోజనానికి ప్రశాంతంగా గ్రూపుగా వెళుతుంగే వారిని అక్రమంగా, అకారణంగా పోలీసులు దురుసుగా వ్యవహరించి అరెస్టు చేయడం అమానుషమన్నారు. పోలీసులు రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాలన్నారు. అధికారంలో ఎవరు ఉంటే వారి మెప్పు పొందే విధంగా విధులు నిర్వహిస్తుంటే తాము చూస్తు ఉండమన్నారు. పోలీసులు, ప్రభుత్వాలు తమకు సహకరించక పోయినా న్యాయస్థానాలు ఉన్నాయన్నారు. తమపై, ప్రజా ఉద్యమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై ప్రయివేటు కేసులు వేయడానికి వెనుకాడమన్నారు. సర్వే పేరుతో తొలగింపు లేకుండా అర్హులైనా వారందరికీ పెన్షన్ ఇవ్వాలని డప్పు కళాకారులందరికీ గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలు తీర్చకపోగా ధర్నాకు అనుమతి ఉన్నప్పటికీ ప్రశాంతంగా భోజనానికి వెళ్తున్న వారిని అరెస్టు చేయడం గర్హనీయమన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డప్పుకళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి




కోర్సు పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

**ప్రజాశక్తి-హిందూపురం**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతీ,యువకులు వ్యాపార అభివృద్ధిలో మెళు కువలు నేర్చుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డిఇ. రమేష్ కుమార్ పేర్కొన్నారు. మెప్మా, ఎన్.ఎస్.డి.సి సంయుక్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఏర్పాటు చేసిన వ్యాపార అభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ అభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో 5 రోజులు సభ్యులకు బ్యూటిఫికేషన్, విద్యుత్, ప్లంబింగ్, వడ్రంగి, గృహపకరణాల రిపేరింగ్ తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వాటి పైన శిక్షణ ఇచ్చి అందులో నైపుణ్య వంతులుగా తయారు చేయనున్నట్లు తెలిపారు. మంచి నైపుణ్యంతో స్థానికంగానే నైపుణ్యంతో సేవలు అందించి చక్కటి ఆదాయాన్ని పొందడానికి ఇదో మంచి అవకాశమన్నారు. శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్ పొందిన వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం విశ్వకర్మ ద్వారా శిక్షణ పొందిన సభ్యులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎమ్‌సి గంగులయ్య, కెకె కంప్యూటర్స్ సెంటర్ నిర్వాహకులు హరిచరణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై ఖాద్రీశుడు

గరుడ వాహనంపై శ్రీవారు

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీవారు ప్రజా గరుడ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారిని దర్శించుకోవడానికి వేలాది భక్తులు తరలిరాగా ఆలయ ప్రాంగణంతో పాటు తిరువీధులు కిటకిటలాడాయి. అంతకు ముందు ఉదయం యాగశాలలో నిత్య హోమంచ పూజలు అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సంధ్యాసమయంలో శ్రీవారు గరుడ వాహనంపై తిరువీదులలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీవారి వాహనం ముందు కోలాటాలు, చెక్కభజనలు , చేస్తూ ముందుకు సాగారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బుధవారం గజ వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. 971/2024 in Arbitration Case No 54/2016**
**Between:**
M/s. Shree Muneendra Financiers, Rep. by its Authorized Singatory/Managing Director L.Yella Reddy, Kadapa. **...Petitioner/D.Hr.**
**And**
G.Mahendra Raju and another **...Respondents/J.Drs.**
**Jdr 1 కి order 21 Rule 37 CPC నోటీసు**
**J.Dr No:1**
G.Mahendra Raju S/o Chalapathi Raju, D.No.2-383, Kummaravandlapalli Village, Kadiri Mandal, Sri Satya Sai District.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 25-03-2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గంIIలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**L.Rajiv Reddy**, Advocate,
Ananthapuram. Cell:9440045883.
**P.Jagadeswara Reddy, S.Nazeer Basha,**
Advocates, Kadapa

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. 972/2024 in Arbitration Case No 36/2016**
**Between:**
M/s. Shree Muneendra Financiers, Rep. by its Authorized Singatory/Managing Director L.Yella Reddy, Kadapa. **...Petitioner/D.Hr.**
**And**
V.Basi Reddy and another**...Respondents/J.Drs.**
**Jdr 1&2 కి order 21 Rule 37 CPC నోటీసు**
**J.Dr No:1**
V.Basi Reddy, S/o V.Narayana Reddy, D.No.1-358-32-B, Ameen Nagar, Kadiri Town and Mandal, Sri Satya Sai District.
**J.Dr No:2**
S.Babjan S/o Mahaboob Peera, D.No. 12-59-C, Gandhi Nagar, Kadiri Town, Sri Satya Sai District.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను దాఖలు చేసిన E.P.లో 1 మరియు 2వ J.Dr అయిన మీరు 25-03-2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గంIIలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**L.Rajiv Reddy**, Advocate,
Ananthapuram. Cell:9440045883.
**P.Jagadeswara Reddy, S.Nazeer Basha,**
Advocates, Kadapa

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. 973/2024 in Arbitration Case No 37/2016**
**Between:**
M/s. Shree Muneendra Financiers, Rep. by its Authorized Singatory/Managing Director L.Yella Reddy, Kadapa. **...Petitioner/D.Hr.**
**And**
V.Basi Reddy and another**...Respondents/J.Drs.**
**Jdr 1&2 కి order 21 Rule 37 CPC నోటీసు**
**J.Dr No:1**
V.Basi Reddy, S/o V.Narayana Reddy, D.No.1-358-32-B, Ameen Nagar, Kadiri Town and Mandal, Sri Satya Sai District.
**J.Dr No:2**
S.Babjan S/o Mahaboob Peera, D.No. 12-59-C, Gandhi Nagar, Kadiri Town, Sri Satya Sai District.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను దాఖలు చేసిన E.P.లో 1 మరియు 2వ J.Dr అయిన మీరు 25-03-2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గంIIలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**L.Rajiv Reddy**, Advocate,
Ananthapuram. Cell:9440045883.
**P.Jagadeswara Reddy, S.Nazeer Basha,**
Advocates, Kadapa

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. 974/2024 in Arbitration Case No 90/2016**
**Between:**
M/s. Shree Muneendra Financiers, Rep. by its Authorized Singatory/Managing Director L.Yella Reddy, Kadapa. **...Petitioner/D.Hr.**
**And**
I.Ramakrishna and another
**...Respondents/J.Drs.**
**Jdr 1&2 కి order 21 Rule 37 CPC నోటీసు**
**J.Dr No:1**
J.Ramakrishna, S/o J.Venkatappa, aged 46 Years, D.No. 1-46, Maddivari Gondi Village, Gandlapenta Mandal, Sri Satya Sai District.
**J.Dr No:2**
V.Basi Reddy, S/o V.Narayana Reddy, Aged 50 Years, D.No.1-358-32-B, Ameen Nagar, Kadiri Town and Mandal, Sri Satya Sai District.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను దాఖలు చేసిన E.P.లో 1 మరియు 2వ J.Dr అయిన మీరు 25-03-2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గంIIలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**L.Rajiv Reddy**, Advocate,
Ananthapuram. Cell:9440045883.
**P.Jagadeswara Reddy, S.Nazeer Basha,**
Advocates, Kadapa

**IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU**
**E.P. 975/2024 in Arbitration Case No 26/2016**
**Between:**
M/s. Shree Muneendra Financiers, Rep. by its Authorized Singatory/Managing Director L.Yella Reddy, Kadapa. **...Petitioner/D.Hr.**
**And**
K.Suryanarayana Reddy and another
**...Respondents/J.Drs.**
**Jdr 1 కి order 21 Rule 37 CPC నోటీసు**
**J.Dr No:1**
K.Suryanarayana Reddy S/o K.Gangi Reddy, Aged 43 Years, D.No.1-33-2-1-AH, Vani Street, Kadiri Town and Mandal, Sri Satya Sai District.
పై పిటీషను బాకీ మొత్తమును రాబట్టు కొనుటకు గాను దాఖలు చేసిన E.P.లో 1వ J.Dr అయిన మీరు 25-03-2025వ తేదిన హాజరగుటకు గాను వాయిదా ఉన్నది.పై దినం ఉదయం 10:30 గంIIలకు పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**L.Rajiv Reddy**, Advocate,
Ananthapuram. Cell:9440045883.
**P.Jagadeswara Reddy, S.Nazeer Basha,**
Advocates, Kadapa

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

**ప్రజాశక్తి - పావగడ**

శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి సంస్థ, పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు వాటర్‌ఫిల్టర్లను అందజేశారు. స్థానిక నిడగల్ హోసకోట హోబలిఅర్తి రొప్ప గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వీరు మంగళవారం ఫిల్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి సంస్థ తాలూకా యోజనా అధికారి మహేష్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటికే కర్నాటక రాష్ట్రంలోని వేలాది పాఠశాలలకు వాటర్ ఫిల్టర్లు అందజేశామన్నారు. గ్రామీణ పాఠశాల విద్యార్థులకు ఫ్లోరైడ్ నీటి సమస్య లేకుండా ఫిల్టర్ వాటర్ పంపిణీ చేశామన్నారు. ఈ పనికి ఎంతో మంది ఆర్థిక సాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున, ఎస్‌డిఎంసి అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**ప్రజాశక్తి - గుడిబండ**

గుడిబండలోని తుమ్మల మారెమ్మ ఆలయ అభివృద్ధికి మార్గదర్శి, చందన గ్రామ సంఘాల సభ్యులు విరాళం అందజేశారు. ఈమేరకు 25 వేల రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అందజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి కరుణాకర్, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, ఎపిఎం తిప్పన్న, సీసీలు శ్రీధర్, దేవరాజు, వివో అనిమేటర్ నాగరాజు, సుజాత, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవాసంఘం కార్యదర్శిగా లక్ష్మణరావు

**ప్రజాశక్తి - పరిగి**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం సమైఖ్య రాష్ట్ర కార్యదర్శిగా పరిగి లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల సమావేశం గుంతకల్లు మండలంలోని కసాపురంలో నిర్వహించగా తనను సమైఖ్య రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లక్ష్మణరావు తెలిపారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

స్థానిక మదీనా, జామియా మసీదుల్లో ముస్లిం సోదరులకు బేల్దారి సంఘం నాయకులు. మంజుల నాగేష్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. మండలంలోని ప్రతి ముస్లింలతో తమకు స్నేహముందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి సులేమాన్, మాజీ ముతవల్లి కరీంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు వసూలు చేయండి

**ప్రజాశక్తి - బత్తలపల్లి**

గ్రంధాలయాలకు పాఠకులు అధిక సంఖ్యలో వచ్చేలా చూడాలని వారి నుంచి పన్నులు వసూలు చేయాలని జిల్లా. గ్రంథాలయ కార్యదర్శి రమా పేర్కొన్నారు. మంగళవారం బత్తలపల్లి శాఖ గ్రంథాలయాన్ని ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ కార్యదర్శి రమా తనిఖీ చేశారు. గ్రంథాలయానికి వస్తున్న వివిధ పత్రికలు, వార పత్రికలు, మ్యాగజైన్లు, కాంపిటీషన్ పుస్తకాలు తదితర వాటి గురించి బత్తలపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీలు ప్రజలు నుంచి పన్నులు వసూలు చేస్తుంటారని, అదేవిధంగా పాఠకుల నుంచి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాశక్తి - కదిరి టౌన్**

శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ సందర్భంగా ఈనెల 20 న తిరువీధులలో ఉదయం 6 గంటల నుండి తేరు యథా స్థానానికి వచ్చేవరకు మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆ రోజున తిరువీధులతో పాటు పూల బజార్,అయ్యప్ప స్వామి ఆలయం,ఏటిగడ్డ,వాసవి నగర్,వలిసాబ్ రోడ్డు బాబా ఎలక్ట్రానిక్స్ వరకు,ఆలంఖాన్ మజీద్, పాత ఎస్‌బిఐ స్ట్రీట్, ఇక్బాల్ రోడ్డు, జోక్ పాల్యం,నల్లగుట్ట సున్నపు గుట్ట తాండా మరియు మారుతి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని చెప్పారు.

## గర్భిణులకు భోజన సౌకర్యం

**ప్రజాశక్తి-సోమందేపల్లి**

మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదర భావంతో పవిత్ర రంజాన్ సందర్భంగా మహిళలకు భోజన సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు ఓంకార్, వైద్యశాల సూపర్‌వైజర్ రవీంద్ర, జామియా మసీద్ ముతవల్లి మహమ్మద్, కార్యదర్శి అక్రమ్ అన్సర్ బాషా,వాజీద్ బాషా,మేస్త్రీ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మసీదులో తాగునీటి సదుపాయం

**ప్రజాశక్తి - లేపాక్షి**

మండల పరిధిలోని సిరివరం గ్రామ జామియా మసీద్‌లో రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. సర్పంచి నేత్రావతి వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటుచేశారు.

## ఆర్.మరువపల్లిలో బోరుబావి

**ప్రజాశక్తి - రొద్దం**

మండలంలోని ఆర్. మరవపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కాలనీవాసులకు తాగునీటి అవసరాలు తీర్చడానికి బోరుబావి తవ్వకాన్ని చేపట్టారు. కాలనీవాసుల సమస్యను హిందూపురం ఎంపీ పార్థసారధి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఎంపీ నిధులతో మంగళవారం బోరుబావి తవ్వకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, బికె. సోమశేఖర్, సత్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను అధిగమించాలి : జేసీ

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

**ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్**

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని, అందుకు పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ప్రజా పంపిణీ వ్యవస్థపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు, గ్యాస్ పంపిణీ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అక్రమ రవాణా జరిగితే పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న చౌక ధాన్యపు దుకాణాల్లో తూకాల్లో మోసం జరగకుండా నిరంతరం ఎం డి యు వాహనాలను పర్యవేక్షణతో పాటు గ్యాస్ ఏజెన్సీలను తనిఖీలు చేస్తూ ప్రజల నుంచి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ లోపాలు గుర్తించాలన్నారు. ఎక్కడైనా లోపాలు బయటపడితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిలిండర్ పై ఎక్కువ వసూలు చేసినా వినియోగదారులతో దురుసుగా ప్రవర్తించిన వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు రమేష్, సింధు, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఫొటో జీవితంలో మైలురాయి : ఎమ్మెల్యే

శాసనసభ్యుల క్రీడాపోటీల్లో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు అప్పగించి తనను తొలి మహిళా ఎమ్మెల్యే గా గెలిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులందరికీ తమ జీవితంలో ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసన సభ్యులతో నిర్వహించిన ఫోటో సేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు నాకు అత్యంత పెద్ద బాధ్యత అప్పగించారన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో పల్లె కుటుంబంపై మరో సారి అత్యంత నమ్మకం ఉంచి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు తనను గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు రుణపడి ఉంటామన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు తనకు ఎంతో మంచి అనుభవాన్ని ఇచ్చాయన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా తమ లాంటి తొలి ఎమ్మెల్యేలకు ఇది ఒక మంచి పరిష్కార వేదిక అన్నారు. అసెంబ్లీ తొలిరోజు వైసిపి శాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో ప్రశాంతంగా సాగాయన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో శాసనసభ్యులకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు ఎమ్మెల్యేల బృందం విజయం సాధించారు.

**ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలి**

**కొత్తచెరువు :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ట్రైయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ గా పనిచేసే హిందీ ,ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం 13వ రోజు జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సాంఘిక సంక్షేమ పాఠశాలలో పనిచేసే వారికి ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్ళు మాత్రమే ఉందని వీరికి ఏమైనా 62 ఏళ్ల వరకు ప్రభుత్వం పొడిగించే అవకాశం ఏమైనా ఉందా ? అని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఈ స్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో జీవో 310, 311 ,312 ద్వారా వేతనాలు ఇస్తుండడం వల్ల ఇవి సక్రమంగా సకాలంలో వారికి అందడం లేదని చెప్పారు. వీటికి 010 పద్దు ద్వారా వేతనాలు ఇస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలల్లో సుమారు 200 మంది పార్ట్ టైం టీచర్స్ పనిచేస్తున్నారని వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు.

## "మిస్టర్ ఆంధ్ర" బిల్డప్ పోటీల్లో 'పురం' వాసి ప్రతిభ

ఛాంపియన్ పోటీల్లో పాల్గొన్న హిందూపురం వాసి షేక్ అల్లాబకాష్

**ప్రజాశక్తి-హిందూపురం**

నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డప్ పోటీల్లో హిందూపురానికి చెందిన షేక్ అల్లాబకాష్ ఛాంపియన్ గా నిలిచారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 300 మంది పోటీ దారులు పాల్గొన్నారు. పట్టణంలోని నింకంపల్లికి చెందిన 43 ఏళ్ల అల్లాబకాష్ ఈ పోటీల్లో పాల్గొని ఛాంపియన్ గా నిలవడం యువకులకు ఒక ఆదర్శమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అల్లాబకాష్ మాట్లాడుతూ, సమాజంలో యువత డ్రగ్స్ కి బానిసలుగా అవుతున్నారని, ప్రతి ఒక్కరూ తమ శరీరాన్ని దృఢంగా పెట్టుకుంటే ఇలాంటి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. తమ కోచ్ మూడుసార్లు మిస్టర్ ఆంధ్ర మొదటి స్థానం సాధించిన వ్యక్తి అరాఫత్ గా చెప్పారు. బాడీ బిల్డప్ పోటీలలో హిందూపురం యువకులను అగ్రస్థానంలో నిలిపేందుకు కోచ్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

## 'పది' పరీక్షల సిబ్బంది పారితోషికం పెంచండి

**ప్రజాశక్తి - మడకశిర**

పదోతరగతి పరీక్షల నిర్వహణలో ఉన్న సిబ్బంది( ఇన్విజిలేటర్ల ) పారితోషికం పెంచాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) జిల్లా అధ్యక్షుడు డి. మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి జయక్రిష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కుమార్ కోరారు. ఈ సందర్భంగా వారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవోదయ, గురుకుల ప్రవేశ పరీక్షల రెమ్యునరేషన్ రెండు వందల రూపాయల వరకు ఇస్తున్నారన్నారు. అయితే పదవ తరగతి పరీక్షా విధులకు మాత్రం చాలా సంవత్సరాల నుండి చాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రభుత్వం కేటాయించిన విధంగా పదవ తరగతి పరీక్షలకు బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. దూరంతో సంబంధం లేకుండా ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ రెమ్యునరేషన్ పెంచాలన్నారు.

## ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తు చేసుకోండి

**మాజీ మంత్రి రఘువీరారెడ్డి**

**ప్రజాశక్తి మడకశిర**

మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత సామూహిక వివాహాల కోసం అర్హులైన వధూవరులు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కమిటీ ఛైర్మన్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా 3 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా సామూహిక వివాహాలు జరిపిస్తున్నట్లు వివరించారు. వివాహం చేసుకునే వారు వచ్చే నెల 4వ తేదీలోపు దేవస్థానంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించండి

డీఈఈ వినతిని ఇస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లు

**ప్రజాశక్తి-హిందూపురం**

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం డిఈఈ కార్యాలయం ముందు ఆందోళన చేసి, డిఈఈ భూపతికి వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతు విద్యుత్ స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో తామందరం ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మీటర్ రీడర్లుగా తాము పని చేస్తున్నామన్నారు. విద్యుత్ మీటర్ రీడర్లకు సంస్థలో ఉద్యోగ భద్రత కల్పిస్తు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు షాన్ వాజ్, మడకశిర బాబా, పెనుగొండ నరేష్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపర్తి రూరల్ :** విద్యుత్ మీటర్ రీడర్లతకు ఉద్యోగ భద్రత కల్పించాలని మీటర్‌రీడర్లు కోరారు. ఈ మేరకు వారు ఎఐటియుసి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ శివరాం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో తామందరం ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బీసీ దస్తగిరి , వినోద్ ,రవి ,నాగేష్ నాయక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి-హిందూపురం**

పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ ఆధ్వర్యంలో మంగళవారం తన వార్డు పరిధిలో ఉన్న మోడల్ కాలనీలోని పారిశుధ్య కార్మికులకు, వార్డు ప్రజలకు నిత్యావసర సరుకులు, చీరలను మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పవిత్ర రంజాన్, ఉగాది రెండు పండుగలు ఒకే రావడంతో కౌన్సిలర్ తన వార్డు పరిధిలోని పారిశుధ్యకార్మికులను, ప్రజలను గుర్తించి, వారందరికి నిత్యవసర సరుకులతో పాటు నూతన వస్త్రాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 10 పడకల వార్డుగా డయాలసిస్ సెంటర్

**ధర్మవరం రూరల్:** ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో డయాలిసిస్ సెంటర్ ను 5 పడకల నుండి 10 పడకలకు విస్తరించారు. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనంగా మరో 5 మిషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## జగన్‌ను కలవడానికి వెళ్లిన వైసిపి నాయకులు

**మడకశిర :** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని కలవడానికి నియోజకవర్గం నుండి వైసిపి నాయకులు తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ రామిరెడ్డి, లక్ష్మీనరసింహ, జయరాజు, కుంచితి వక్కలిగా మాజీ డైరెక్టర్, కురుబ మాజీ డైరెక్టర్ చంద్రప్ప, అమరాపురం కన్వీనర్ త్రిలోక్, హరేసముద్రం మూర్తి తదితరులు తరలి వెళ్లారు.

# నేరాలు ఘోరాలు

## కిడ్నాపర్ల ముఠా అరెస్టు

**ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్**

శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కర్నాటక ముఠా నుండి ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు కాపాడినట్లు జిల్లా ఎస్పీ వి రత్న వెల్లడించారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిడ్నాపర్ల కేసు వివరాలను వెల్లడించారు. మడకశిర మండలం బీటీపల్లికి చెందిన ఆర్.మను ఆలియాజ్ మనోహర్ అనే వ్యక్తి మధుగిరి తాలూక,పుట్టేనహళ్లిలో అదృష్టభైరవి అనే ఆలయాన్ని నిర్మిస్తూ అక్కడే నివసించేవాడు. అప్పుడప్పుడు తన సొంత గ్రామానికి వచ్చి వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో కర్నాటక రాష్ట్రానికి చెందిన ఏడుగురు ముఠా సభ్యులైన సిద్దగంగప్ప, రాజేష్, ఎన్.ప్రకాష్, దక్షిణమూర్తి, లక్ష్మన్న, రఘు, అనిల్ కుమార్‌లు చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభముగా డబ్బులు సంపాదించాలనుకున్నారు. అందులో భాగంగా గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో మను అనే వ్యక్తి గుప్త నిధులు తీస్తాడని భావించి 4 నెలల క్రితం అతడిని కలిశారు. తమకు తెలిసిన వారి పొలంలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని తీయాలని కోరారు. అందుకు మను అంగీకరించలేదు. మనుకు తమపై నమ్మకం కలిగించడానికి ఇక్కడే అదీష్ట భైరవి గుడి వద్ద పూజలు,సేవలు చేసుకొని ఉంటామని ఒప్పించారు. మను చిన్న వయసులోనే గుడిని కడుతూ ఆస్తి,కారు కలిగి ఉండగా అతని వద్ద డబ్బులు చాలా ఉన్నాయనిఅతడిని కిడ్నాప్ చేసి డబ్బులు వసూలు చేయాలని ముఠా సభ్యులు భావించారు. పక్కా ప్రణాళికతో మార్చి 6 వ తేదీ మను తన స్వగ్రామానికి వెళ్లాడు. దీంతో డ్రైవర్ ను, మను అన్న రాకేశ్‌ను ముఠా సభ్యుడైన రాజేష్ కారులో కిడ్నాప్ చేశాడు. వారిని కర్నాటకలోని కొడుగు జిల్లాకు తీసుకెళ్లి ఒక ఇంటిలో నిర్భందించి విచక్షణారహితంగా కొట్టి,తుపాకులతో బెదిరించారు. డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో మను తన అసిస్టెంట్ రవి సహాయంతో బంగారం అమ్మి రూ. 11 లక్షలను ముఠా సభ్యులకు అందజేశారు. మను కారుతో పాటు రవిని బంధించి, ఇచ్చిన డబ్బులు సరిపోనందున ఇంకా రూ. 5 కోట్లు ఇవ్వాలని బెదిరించారు. దీంతో తన వారిని విడిపించుకోవడానికి ఆస్తిని అమ్మి అడిగిన మొత్తం డబ్బులు 4 రోజుల లోపల తీసుకొని రావాలని లేనిచో మను సోదరుడిని,ఇతరులను చంపేస్తామని ముఠా సభ్యులు బెదిరించారు. దీంతో మనోహర్ మార్చి14 న జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పి గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఠా సభ్యుల చెరలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ప్రాణ రక్షణ దష్ట్యా ఎస్పీ తన స్వయం పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బలగాలని రంగంలోకి దింపారు. టెక్నాలజీ సహాయంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సమక్షంలో మడకశిర సీఐ రాజ్ కుమార్,గడిబండ ఎస్పై రాజాకుల్లాయ్యప్ప,రొళ్ళ ఎస్పై వీరంజనేయులు,స్పెషల్ ఫోర్స్ ఆర్ఎస్ఐ వీరన్న,టెక్నికల్ సిబ్బందితో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి, ముద్దాయిల కదళికలపై దష్టి పెట్టి బందీలకు ప్రాణ హాని జరగకుండా, సమయస్ఫూర్తితో వ్యవహరించారు. మడకశిర మండలం కోడికొండ –శిరా హైవే రోడ్డు ప్రక్కన సోమవారం సాయంత్రం 6:30 గంటలకు జిల్లా పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 3 తుపాకులు,7 తూటాలు,2 వాహనాలు, కత్తి, రూ.1. 50 లక్షల నగదు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పెనుకొండ డీఎస్పీ టీంను, స్పెషల్ ఫోర్స్ సిబ్బంది,టెక్నికల్ టీం చంద్ర, 22 మంది సిబ్బందికి జిల్లా ఎస్పీ వి.రత్న నగదు రివార్డులను అందజేశారు.

కిడ్నాపర్ల ముఠా అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

## మహిళ అదృశ్యం

**ప్రజాశక్తి - గోరంట్ల**

మండలంలోని పాలసముద్రం వద్ద జెజెవై పరిశ్రమలో పనిచేస్తున్న అర్చన అనే 23 సంవత్సరాలు మహిళ అదృశ్యమైనట్లు మహిళ తండ్రి లక్ష్మీ నర్సప్ప స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సోమందేపల్లి మండలం వెలగమాకులపల్లిలో నివాసం ఉన్న తన కూతురు ద్విచక్ర వాహనంలో పనికి వెళ్లిన తిరిగా రాలేదని అర్చన తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహిళకు రెండు సంవత్సరాల క్రితమే వివాహం కాగా భర్త వదిలేయడంతో తండ్రి వద్ద ఉంటోంది.

## పొగాకు పంటకు నిప్పు

**ప్రజాశక్తి - చిలమత్తూరు**

మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీలో కమ్మయ్యగారి పల్లి గ్రామ రైతుకు చెందిన పొగాకుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. గ్రామంలోని శ్రీరామ్ రెడ్డి అనే రైతు పొగాకు కోతకోసి గుడ్డగా ఒక చోట ఏర్పాటు చేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పుంటించడంతో పూర్తిగా కాలిపోయింది. దీంతో తనకు దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితరైతు శ్రీరామ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని అయన కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - రొద్దం**

మండలంలోని శేషాపురం గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి మృతిచెందాడు. విషయం తెలుసుకొన్న మంత్రి సవిత ఆదేశాల మేరకు గ్రామ నాయకులు డీలర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.10వేలు అందజేశారు.

## నాటుసారాను నిర్మూలిద్దాం

**ప్రజాశక్తి-సోమందేపల్లి.**

నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగినేని చెరువు తండాలో మంగళవారం నాటు సారా పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నాటుసారా వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సృజన్‌బాబు, ఎస్ఐలు రాజశేఖర్, రాముడు, గ్రామ సర్పంచి అంజి నాయక్ , ఫారెస్ట్ అధికారి సుధాకర్, విఆర్ఓ నాగరాజు ,మహిళా పోలీసు నాగజ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీసులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి - ధర్మవరం రూరల్**

పట్టణంలోని సాయి బాబా దేవస్థానం కళ్యాణ మండపంలోకిమ్స్ సవేరా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పోలీసులకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో దాదాపు 100 మంది పోలీసులకు, విలేకరులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు చేశారు. ఇందులో ముగ్గురు మాత్రమే ఐడెంటిఫై అయ్యారని వారిని ఆసుపత్రికి రెఫర్ చేశామని వైద్యులు తెలిపారు.

## ప్రతి రైతుకూ గుర్తింపు సంఖ్య తప్పనిసరి

**ప్రజాశక్తి - తనకల్లు**

మండలంలోనీ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎఒ శ్రీహరి నాయక్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని ఆయా రైతు సేవా కేంద్రంలో ఉన్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో రైతులు తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు కి లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లి విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలు లబ్ధి పొందాలంటే రైతులందరు తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని విజ్ఞప్తి చేశారు.